https://teluguislam.net



# నిషిద్ధమైన, అయిష్టకరమైన ఉపవాసాలు

**119వ అంశం:** బక్రీద్, రమజాన్ పండుగ రోజుల్లో ఉపవాసం పాటించరాదు.

عَنْ أَبِي عُبَيْدٍ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: شَهِدْتُ الْعِيدَ مَعَ عُمَرَ بْنِ الْخَطَّابِ رَضِيَ اللهُ عَنْهُ فَقَالَ: هٰذَانِ يَوْمَانِ نَهَى رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنْ صِيَامِهِمَا يَوْمُ فِطْرِكُمْ مِنْ صِيَامِكُمْ وَالْيَوْمُ الْآخَرُ تَأْكُلُوْنَ فِيهِ مِنْ نُسُكِكُمْ. رواه البخاري[1]

హజ్రత్ అబూ ఉబైద్ (రజి) కథనం : నేను ఉమర్ (రజి) వెంట పండుగ నమాజ్ చేశాను. ఆ సందర్భంగా ఆయన ఇలా అన్నారు: ఈ రెండు రోజుల్లో ఉపవాసం ఉండటాన్ని దైవప్రవక్త (సల్లం) వారించారు. ఒకటోది : ఉపవాసాలు పూర్తయిన తర్వాత (పండుగ)రోజు, రెండోది : మీరు ఖుర్బానీ మాంసం తినే రోజు. (బుఖారీ)[1]

**120వ అంశం:** ప్రత్యేకంగా శుక్రవారం నాడే ఉపవాసం పాటిస్తూ ఉండటం అవాంఛనీయం.

**121వ అంశం:** ఏవరయినా తన ఆనవాయితీ ప్రకారం శుక్రవారం రోజు ఉపవాసం పాటించటంలో తప్పులేదు. ఉదాహరణకు ఒక వ్యక్తి రెండు రోజులకోసారి లేక మూడు రోజులకోసారి ఆనవాయితీగా ఉపవాసం పాటిస్తున్నాడనుకోండి. మధ్యలో ఏదయినా రోజు శుక్రవారం వస్తే ఆ రోజు అతను ఉపవాసం పాటించవచ్చు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ عَنِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (لَا تَخْتَصُّوْا لَيْلَةَ الْجُمُعَةِ بِقِيَامٍ مِنْ بَيْنِ اللَّيَالِي، وَلَا تَخُصُّوْا يَوْمَ الْجُمُعَةِ بِصِيَامٍ مِنْ بَيْنِ الْأَيَّامِ إِلَّا أَنْ يَكُوْنَ فِي صَوْمٍ يَصُوْمُهُ أَحَدُكُمْ) رواه مسلم[2]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : శుక్రవారం నాటి రాత్రి (అంటే గురు శుక్రవారాల మధ్య ఉండే రాత్రి)ని ఆరాధన కోసం ప్రత్యేకించుకోకండి. అదేవిధంగా శుక్రవారం రోజుని కూడా ఉపవాసం కోసం ప్రత్యేకించుకోకండి. ఒకవేళ ఎవరికయినా తమ ఆనవాయితీ ప్రకారం ఆ రోజు ఉపవాసం పాటించవలసి వస్తే వారు పాటించవచ్చు. (ముస్లిం)[2]

---

1) ఉపవాస ప్రకరణం
2) అల్‌బానీగారి సహీహ్ ముస్లిం-సంక్షిప్తం - 626వ హదీసు

https://teluguislam.net



عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: سَمِعْتُ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَقُولُ: لَا يَصُومُ أَحَدُكُمْ يَوْمَ الْجُمُعَةِ إِلَّا يَوْمًا قَبْلَهُ أَوْ بَعْدَهُ . رواه البخاري[2]

దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధిస్తుండగా తాను విన్నానని హజ్రత్ అబూ హురైరా (రజి) తెలియజేశారు: మీలో ఎవరూ కూడా ప్రత్యేకంగా శుక్రవారం రోజు ఉపవాసం పాటించకండి. ఒకవేళ ఆ రోజు ఉపవాసం ఉండదలిస్తే దాని ముందటి లేదా తరువాతి రోజున (అంటే గురు లేక శని వారం రోజు) కూడా ఉపవాసం పాటించండి. *(బుఖారీ)*[1]

**122వ అంశం:** సౌమె విసాల్ (అంటే ఉపవాసముండి సాయంత్రం ఇఫ్తార్ వేళ ఏమీ తినకుండా త్రాగకుండా మరునాడు కూడా ఉపవాసం కొనసాగించటం) అయిష్టకరం

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: نَهَى رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ عَنِ الْوِصَالِ، فَقَالَ رَجُلٌ مِنَ الْمُسْلِمِينَ فَإِنَّكَ تُوَاصِلُ يَارَسُولَ اللهِ، فَقَالَ: وَأَيُّكُمْ مِثْلِى إِنِّى أَبِيتُ يُطْعِمُنِى رَبِّى وَيَسْقِينِى. متفق عليه[3]

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం : ఓ రోజు దైవప్రవక్త (సల్లం) ప్రజలకు హితబోధ చేస్తూ విసాల్ ఉపవాసాలు పాటించకూడదని అన్నారు.

అంతలో ఒక వ్యక్తి సందేహపడుతూ "దైవప్రవక్తా! మరి తమరు విసాల్ ఉపవాసాలు పాటిస్తారు కదా!" అని అడిగాడు. అందుకాయన సమాధానమిస్తూ "మీలో నాలాంటి వాడు ఎవరున్నారు చెప్పండి. దేవుడు నాకు రాత్రిపూట తిని పిస్తుంటాడు, త్రాపిస్తుంటాడు. (ఆ విధంగా నేను ఆధ్యాత్మిక శక్తిని పొందుతూ ఉంటాను)" అని అన్నారు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**123వ అంశం:** రమజాన్ నెల మొదలుకాక ముందు ఆ నెలను స్వాగతించే ఉద్దేశ్యంతో ఉపవాసాలు పాటించరాదు

**124వ అంశం:** ఎవరికయినా తమ ఆనవాయితీ ప్రకారం రమజాన్ నెలకు ఒకటి రెండు రోజుల ముందు ఉపవాసం ఉండవలసి వస్తే వారు ఆ రోజు ఉపవాసం పాటించవచ్చు. అందులో ఎలాంటి తప్పు లేదు.

عَنْ أَبِى هُرَيْرَةَ رَضِىَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (لَايَتَقَدَّمَنَّ أَحَدُكُمْ رَمَضَانَ بِصَوْمِ يَوْمٍ أَوْيَوْمَيْنِ إِلَّا أَنْ يَكُونَ رَجُلٌ كَانَ يَصُومُ صَوْمَهُ فَلْيَصُمْ ذٰلِكَ الْيَوْمَ) متفق عليه[1]

---

1) ఉపవాస ప్రకరణం

2 అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 671వ హదీసు

https://teluguislam.net



హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : రమజాన్ నెలకు ఒకటి రెండు రోజుల ముందు మీలో ఎవరూ ఉపవాసం పాటించరాదు. ఒకవేళ ఎవరికయినా తమ ఆనవాయితీ ప్రకారం ఆ రోజుల్లో ఉపవాసం ఉండవలసి వస్తే వారు ఉండవచ్చు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**125వ అంశం :** నిరంతరాయంగా (ప్రతి రోజూ) ఉపవాసాలు పాటించరాదు.

عَنْ عَبْدِ اللهِ بْنِ عُمْرِو بْنِ الْعَاصِ رَضِيَ اللهُ عَنْهُمَا قَالَ: قَالَ لِيْ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (يَا عَبْدَ اللهِ أَلَمْ أُخْبَرْ أَنَّكَ تَصُوْمُ النَّهَارَ تَقُوْمُ اللَّيْلَ، فَقُلْتُ بَلَى يَارَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: فَلاَ تَفْعَلْ صُمْ وَأَفْطِرْ وَقُمْ وَنَمْ فَإِنَّ لِجَسَدِكَ عَلَيْكَ حَقًّا وَإِنَّ لِعَيْنِكَ عَلَيْكَ حَقًّا وَإِنَّ لِزَوْجِكَ عَلَيْكَ حَقًّا، وَإِنَّ لِزَوْرِكَ عَلَيْكَ حَقًّا لاَ صَامَ مَنْ صَامَ الدَّهْرَ متفق عليه[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అమ్ర్ బిన్ ఆస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) నన్ను "అబ్దుల్లాహ్! నువ్వు రోజూ పగలు ఉపవాసం ఉంటున్నావట, రాత్రి పూట నమాజులు చేస్తున్నావట" నిజమేనా? అని అడిగారు. "నిజమే దైవప్రవక్తా! నేను అలాగే చేస్తున్నాను" అని అన్నాను నేను. అందుకాయన నన్ను వారిస్తూ", అలా చేయకు. నువ్వు (ఒకరోజు) ఉపవాసం ఉండు. (మరో రోజు) మానుకో. (రాత్రివేళ మేల్కొని) నమాజు చెయ్యి. దాంతోపాటు కాసేపు నిద్ర కూడాపో. ఎందుకంటే నీ మీద నీ శరీరానికి హక్కుంది. నీ కళ్లకు నీ మీద హక్కుంది. నీ భార్యకు నీ మీద హక్కుంది. నీ అతిథికి నీ మీద హక్కుంది. కనుక ప్రతి రోజూ ఉపవాసం పాటిస్తే అసలు ఉపవాసం పాటించినట్లే కాదు. *(బుఖారీ-ముస్లిం)*[2]

**126వ అంశం : తష్రీఖ్ దినాల్లో (అంటే జిల్‌హిజ్జా మాసపు 11, 12, 13 తేదీల్లో) ఉపవాసం పాటించరాదు. అయితే ఖుర్బానీ ఇవ్వలేకపోయిన హజ్ యాత్రికుడు మాత్రం మినాలో ఉన్నప్పుడు ఈ దినాల్లో ఉపవాసం పాటించవచ్చు.**

عَنْ عَائِشَةَ وَابْنِ عُمَرَ رَضِيَ اللهُ عَنْهُمَا قَالاَ: لَمْ يُرَخَّصْ فِي أَيَّامِ التَّشْرِيْقِ أَنْ يُصَمْنَ إِلاَّ لِمَنْ لَمْ يَجِدِ الْهَدْيَ. رواه البخاري[1]

హజ్రత్ ఆయిషా మరియు ఇబ్నె ఉమర్ (రజి)ల కథనం : ఖుర్బానీ ఇచ్చే స్తోమత లేని హజ్ యాత్రికునికి తప్ప మరెవరికీనూ తష్రీఖ్ దినాల్లో ఉపవాసం పాటించటానికి అనుమతించబడలేదు. *(బుఖారీ)*[3]

---

*1) అల్లులు వల్ మర్జాన్ మొదటి సంపుటి 657వ హదీసు*

*2) అల్‌బానీ గారి మిష్కాతుల్ మసాబీహ్ మొదటి సంపుటి 2054వ హదీసు*

*3) ఉపవాస ప్రకరణం*

**127వ అంశం :** హజ్ యాత్రికుడు జుల్‌హిజ్జా మాసపు తొమ్మిదో తేదీన అర్‌ఫాత్ మైదానంలో ఉన్నప్పుడు ఉపవాసం పాటించరాదు.

عَنْ مَيْمُونَةَ رَضِيَ اللهُ عَنهَا أَنَّ النَّاسَ شَكُّوا فِي صِيَامِ النَّبِيِّ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ عَرَفَةَ فَأَرْسَلَتْ إِلَيْهِ بِحِلابٍ، وَهُوَ وَاقِفٌ فِي الْمَوْقِفِ، فَشَرِبَ مِنْهُ وَالنَّاسُ يَنْظُرُونَ . متفق عليه[1]

హజ్రత్ మైమూన (రజి.అన్‌హా) కథనం ప్రకారం అరఫా రోజు ప్రజలకు దైవప్రవక్త (సల్లం) ఉపవాసం ఉన్నారో లేదోనన్న అనుమానం వచ్చింది.

అప్పుడామె (అంటే మైమూన (రజి.అన్‌హా) (ఆ అనుమానం తీర్చడానికి) ఆయనకు ఓ గిన్నెడు పాలు పంపారు. ఆ సమయంలో ఆయన అరఫాత్ మైదానంలో నించొని ఉన్నారు. ఆయన ఆ పాలను ప్రజల సమక్షంలోనే త్రాగారు. *(బుఖారీ-ముస్లిం)*[1]

**128వ అంశం :** షాబాన్ మాసం సగం దాటిన తర్వాత ఉపవాసాలు ఉండరాదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ قَالَ: قَالَ رَسُولُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (إِذَا بَقِيَ نِصْفُ شَعْبَانَ فَلا تَصُومُوا) رواه الترمذي[1] (صحيح)

హజ్రత్ అబూహురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: షాబాన్ మాసం ఇంకా సగం మిగిలి ఉందనగా (అంటే రమజాన్‌కు పదిహేను రోజుల ముందు నుంచి) ఉపవాసాలు ఉండటం మానుకోండి. *(తిర్మిజీ-సహీహ్)*[2]

**129వ అంశం :** స్త్రీ తన భర్త అనుమతి లేకుండా నఫిల్ ఉపవాసాలు పాటించరాదు.

عَنْ أَبِي هُرَيْرَةَ رَضِيَ اللهُ عَنْهُ أَنَّ رَسُولَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: (لَا يَحِلُّ لِلْمَرْأَةِ أَنْ تَصُومَ وَزَوْجُهَا شَاهِدٌ إِلَّا بِإِذْنِهِ) رواه البخاري[2]

హజ్రత్ అబూ హురైరా (రజి) కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు: భర్త (ఇంట్లో) ఉండగా ఏ స్త్రీ కూడా తన భర్త అనుమతి లేకుండా ఉపవాసాలు పాటించకూడదు. *(బుఖారీ)*[3]

**130వ అంశం :** కేవలం ఆషూరా రోజు (ముహర్రమ్ నెల పదో తేదీన) మాత్రమే ఉపవాసం ఉండటం అయిష్టకరం. ఒకవేళ ఆ రోజు ఉపవాసం పాటించదలిస్తే ఒకరోజు అటో ఇటో కలుపుకొని ఉపవాసముండాలి.

---

*1) అల్లూలు వల్ మర్జాన్ మొదటి సంపుటి 687వ హదీసు*

*2) అల్‌బానీ గారి సహీహ్ సుననె తిర్మిజీ మొదటి సంపుటి 590వ హదీసు*

*3) జుబైదీ గారి సహీహ్ బుఖారీ - సంక్షిప్తం - 1860వ హదీసు*

عَنْ عَبْدِ اللهِ بْنِ عَبَّاسٍ رَضِيَ اللهُ عَنْهُمَا يَقُوْلُ: حِيْنَ صَامَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ يَوْمَ عَاشُوْرَاءَ وَأَمَرَ بِصِيَامِ قَالُوْا: يَارَسُوْلَ اللهِ إِنَّهُ يَوْمٌ يُعَظِّمُهُ الْيَهُوْدُ وَالنَّصَارَى فَقَالَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ (فَإِذَا كَانَ الْعَامُ الْمُقْبِلُ إِنْ شَاءَ اللهُ صُمْنَا الْيَوْمَ التَّاسِعَ، قَالَ: فَلَمْ يَأْتِ الْعَامُ الْمُقْبِلُ حَتَّى تُوَفِّيَ رَسُوْلُ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ رواه مسلم[1]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ అబ్బాస్ (రజి) కథనం : దైవప్రవక్త (సల్లం) ఆషూరా రోజు స్వయంగా ఉపవాసం పాటించటంతో పాటు తన అనుచరులకు కూడా అలా చేయమని ఆజ్ఞాపించారు. అప్పుడు కొంతమంది "దైవప్రవక్తా! అది యూదులకు, నస్రానీలకు గౌరవప్రదమైన రోజు కదా!" అని సందేహపడగా, అందుకాయన "సరే, అయితే వచ్చే యేడు మనం (ఆషూరా దినంతో పాటు) తొమ్మిదో తేదీన కూడా ఉపవాసం పాటిద్దాం" అని అన్నారు. కాని వచ్చే యేడు రాకముందే ఆయన ఇహలోకం వీడిపోయారు. *(ముస్లిం)*[1]

గమనిక : ఆషూరా దినానికి ఆ ప్రాముఖ్యత ఎలా వచ్చిందంటే దైవప్రవక్త (సల్లం) మక్కా నుండి మదీనాకు వలస వెళ్ళినప్పుడు అక్కడి యూదులు ముహర్రమ్ నెల పదో తేదీన ఉపవాసం పాటించటం ఆయన చూశారు. ఆ రోజు ఉపవాసం పాటించటానికి గల కారణ మేమిటని ఆయన వారిని అడిగారు. అందుకు వారు ఆ రోజు దేవుడు మూసా ప్రవక్తకు ఫిరౌన్ మీద ఆధిక్యతను ప్రసాదించాడనీ, దానికి కృతజ్ఞతగా తాము ఉపవాసం పాటిస్తున్నామని చెప్పారు. అది విని ఆయన "మూసాకు యూదుల కన్నా మేమెక్కువ సన్నిహితులం" అని చెప్పి ఆ రోజు ఉపవాసం పాటించమని ముస్లింలను ఆదేశించారు. అయితే రమజాన్ ఉపవాసాలు విధించబడిన తర్వాత ఆయన "ఇక ఆషూరా రోజు ఇష్టమున్నవారు ఉపవాసం పాటించవచ్చు లేదంటే మానుకోవచ్చు". అని అన్నారు.

**131వ అంశం :** ప్రత్యేకంగా శనివారం రోజు ఉపవాసముండటం అయిష్టకరం.

عَنْ عَبْدِ اللهِ بْنِ بُسْرٍ رَضِيَ اللهُ عَنْهُ أُخْتِهِ الصَّمَّاءِ رَضِيَ اللهُ عَنْهَا أَنَّ رَسُوْلَ اللهِ صَلَّى اللهُ عَلَيْهِ وَسَلَّمَ قَالَ: لَا تَصُوْمُوْا يَوْمَ السَّبْتِ إِلَّا فِيْمَا افْتُرِضَ عَلَيْكُمْ فَإِنْ لَّمْ يَجِدْ أَحَدُكُمْ إِلَّا عُوْدَ عِنَبَةٍ أَوْلِحَاءَ شَجَرَةٍ فَلْيَمْضَغْهَا. رواه ابن خزيمة[2]

హజ్రత్ అబ్దుల్లాహ్ బిన్ బుస్ర్ (రజి) తన సోదరి సమ్మా (రజి.అన్హా) నుండి చేసిన కథనం ప్రకారం దైవప్రవక్త (సల్లం) ఇలా ప్రబోధించారు : విధిగా పాటించబడే ఉపవాసం తప్ప (ఇతర దినాల్లో కేవలం) శనివారం రోజు మాత్రమే ఉపవాసం పాటించకండి. ఒకవేళ తినడానికి ఏమీ లభించకపోతే ద్రాక్ష చెక్కలు, చెట్టు బెరడ్లనయినా నమలండి. *(ఇబ్నెఖుజైమా)*[2]

గమనిక : శనివారం యూదులకు పండుగ రోజు. వారి పట్ల వ్యతిరేక ధోరణి అనుసరించా లన్న ఉద్దేశ్యంతో దైవప్రవక్త (సల్లం) శనివారంతో పాటు శుక్ర లేక ఆదివారాల్లో కూడా ఉపవాసం పాటించమని ఆదేశించారు.

---

1) ఉపవాస ప్రకరణం, ఆషూరా ఉపవాస అధ్యాయం

2) డా. ముహమ్మద్ ముస్తఫా ఆజమీ గారి ఇబ్నెఖుజైమా నాల్గో సంపుటి 2164వ హదీసు